బస్తర్ డివిజన్‌లో.. నిజ నిర్ధారణకెళ్లిన ఢిల్లీ ప్రొఫెసర్ల బృందం

ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం బెదిరింపులు

జాతి వ్యతిరేకులంటూ హోంమంత్రి వ్యాఖ్య

- **కేసు నమోదుకు ఆదేశాలు**

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లో ఏం జరుగుతున్నదో తెలుసుకోవడానికి వెళ్లిన ముగ్గురు ప్రొఫెసర్లతో కూడిన నిజ నిర్ధారణ బృందంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆరోపణలకు దిగింది. అక్కడి ఆదివాసీల పట్ల తమ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రపంచానికి తెలిస్తే తమ గుట్టు బయట పడుతుందన్న ఆందోళన వారిలో కనిపిస్తున్నది. ఇటీవల మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం బస్తర్‌ను సందర్శించిన ముగ్గురు ఢిల్లీ ప్రొఫెసర్లను జాతి వ్యతిరేకులంటూ ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి రామ్‌సేవక్ పైక్రా వ్యాఖ్యానించారు. బస్తర్ డివిజన్‌లో తిరిగిన ఆ ప్రొఫెసర్లు ముగ్గురూ..నక్సలైట్లకు మద్దతు తెలపాలంటూ ఆదివాసీలను కోరినట్టు హోంమంత్రి ఆరోపించారు. హోంమంత్రి ఆదేశాల మేరకు వారిపై విచారణ జరుపుతున్నట్టు ప్రత్యేక డీజీ(యాంటీ నక్సల్స్ ఆపరేషన్స్) డిఎం అవాస్తీ తెలిపారు. 20మందికిపైగా గ్రామస్తులు ప్రొఫెసర్ల బృందంపై ఫిర్యాదు చేసినట్టు అవాస్తీ తెలిపారు.

మే 12 నుంచి 16 వరకూ బీజాపూర్, సుక్మా, బస్తర్, కంకేర్ జిల్లాలలో పర్యటించిన నిజ నిర్ధారణ కమిటీలో జేఎన్‌యూ ప్రొఫెసర్ అర్చనా ప్రసాద్, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ నందినీ సుందర్, జోషీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన వినీత్ తివారీ ఉన్నారు. వీరికి తోడుగా ఆ రాష్ట్ర సీపీఐ(ఎం) నాయకులు సంజయ్ పరాటే వెళ్లారు. మావోయిస్టులకు మద్దతు తెలపాల్సిందిగా గ్రామాల్లోని ఆదివాసీలను ప్రొఫెసర్లు కోరారని, లేదంటే వారి ఇండ్లు తగులబెడ్తారంటూ బెదిరించారని వాట్సాప్ సందేశాల ద్వారా కొందరు ప్రచారం సాగించారు. ఈ ఆరోపణలను సంజయ్ పరాటే తీవ్రంగా ఖండించారు. బస్తర్‌లో తమ పర్యటనను అడ్డుకునేందుకు పోలీసులు పన్నిన ఎత్తుగడగా ఆయన అభివర్ణించారు. ఆదివాసీలపై దమనకాండ సాగించా లంటే.. వారికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేకుండా చేయాలన్నదే అక్కడి ప్రభుత్వ ప్రణాళికగా ఆయన మండిపడ్డారు. తనను అడ్డుకోవాలని చూశారని, ఆ ప్రాంతంలో పోలీసుల అత్యాచారాలకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, ఆ వివరాలను సేకరించేందుకే తాను అక్కడికి వెళ్లానని నందినీ సుందర్ తెలిపారు.

ఆ నాలుగు జిల్లాల్లో...

పోలీసులు-మావోయిస్టుల మధ్య ఆదివాసీలు నలిగిపోతున్నారు

ప్రభుత్వానికీ-మావోయిస్టులకూ మధ్య నలిగిపోతున్న ఆదివాసీల స్థితిగతుల్ని పరిశీలించడం కోసమే తాము అక్కడ పర్యటించామని నిజ నిర్ధారణ బృందం పేర్కొంది. బస్తర్ డివిజన్‌లోని ఆ నాలుగు జిల్లాల్లో మావోయిస్టుల ఉనికి ఉందని, ఆదివాసీలపై ప్రభుత్వ దమనకాండ కొనసాగుతున్నదని బృందం తమ నివేదికలో తెలిపింది. పోలీసులు, భద్రతా సిబ్బంది..అక్రమ అరెస్టులు, అత్యాచారాలు, బోగస్ ఎన్‌కౌంటర్లకు పాల్పడుతున్నట్టు నివేదిక

మరోవైపు పోలీసులకు అన్న కొత్త పేరుతో సాల్వాజుడుం అణచివేత కొనసాగుతున్నట్టు నివేదిక తెలిపింది. మావోయిస్టుల గురించి సమాచారం తెలిపేవారికి సెల్‌ఫోన్లు వంటి ఆకర్షణీయ వస్తువులిస్తూనే..మరోవైపు బలవంతపు లొంగుబాట్లకు, బెదిరింపులకు పాల్పడుతున్నట్టు నివేదిక తెలిపింది. దీనికి ప్రతిగా మావోయిస్టులు మందుపాతరలతో భద్రతా సిబ్బందిపై దాడులకు పాల్పడటం, ఇన్‌ఫార్మర్ల పేరుతో ఆదివాసీలను హింసించడం కూడా ఉందని ఆ నివేదిక పేర్కొంది. అక్కడ జరిగిన కొన్ని సంఘటనల గురించి ప్రొఫెసర్ల బృందం వివరాలు సేకరించింది.

గత మార్చి నెలలో కుమకోలెంగ్ గ్రామంలో 50మందిని అదుపులోకి తీసుకొని పోలీస్, సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌లకు తరలించినట్టు బృందం పరిశీలనలో వెల్లడైంది. పోలీసులకు మావోయిస్టులు దాడికి పాల్పడవచ్చునన్న భయం వల్ల మూడింట రెండొంతులమంది ఆ గ్రామాన్ని ఖాళీ చేసినట్టు నివేదిక పేర్కొంది.

దంతేవాడ జిల్లాలోని మర్‌ఝం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను బోగస్ ఎన్‌కౌంటర్‌లో పోలీసులు కాల్చి చంపిన ఘటన కూడా బృందం దృష్టికి వచ్చింది. మే మొదటి వారంలో మర్‌ఝం గ్రామ సమీపంలో మావోయిస్టులతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు పోలీసులు మృతి చెందారు. ఈ ఘటన తర్వాత మే 8న ఆ గ్రామస్తులు(ఆదివాసీలు) పంటలు నాటే పండుగ (బీజా పండమ్) జరుపుకున్నారు. ఆ రోజు మంగ్లూ, విజ్జూ (17-18 ఏండ్లు) అనే యువకులు సమీపంలోని నదికి స్నానానికి వెళ్లారు. అనుమానంతో పోలీసులు వారిని కాల్చి చంపి నక్సలైట్లుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. ఈ సంఘటన పట్ల గ్రామస్తుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఆ ఇద్దరు ఆదివాసీ యువకులకు మావోయిస్టులతో ఎలాంటి సంబంధాలు లేవని కుటుంబసభ్యులు,గ్రామస్తులతోపాటు గ్రామ సర్పంచ్, అంగన్‌వాడీ కార్యకర్త స్పష్టం చేశారు. ఇది బోగస్ ఎన్‌కౌంటరేనని స్థానిక సీపీఐ నేతలు మనీష్ కుంజం, నందసోరీ మే 12న మీడియా ద్వారా వెల్లడించారు. ఈ రెండు సంఘటనలతోపాటు ఆ ప్రాంతంలోని ఆదివాసీ మహిళలపై పోలీసులు, భద్రతా సిబ్బంది అత్యాచారాలకు పాల్పడుతున్న విషయం కూడా బృందం దృష్టికి వచ్చింది.

అభివృద్ధి పేరుతో ఆదివాసీ-అటవీ చట్టాల ఉల్లంఘన

దంతేవాడ జిల్లా అంతటా సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ బలగాల మోహరింపు ఉందని, ఆ ప్రాంతంవలోని గనులను ప్రయివేట్ సంస్థలకు అప్పగిస్తూ ఆదివాసీలకు రక్షణ కల్పించే చట్టాలను ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదని నివేదికలో పేర్కొన్నారు. గ్రామ సభలు నిర్వహించకుండా ఆదివాసీల భూములిన్ని బలవంతంగా లాక్కునేందుకే పోలీస్ బలగాలను మోహరించారని నివేదిక వెల్లడించింది. ఆ ప్రాంతంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణం కూడా ఆదివాసీల సంక్షేమాన్ని ఉద్దేశించింది కాదని, పారిశ్రామికవేత్తలు, మైనింగ్ యజమాన్యం సౌకర్యార్థమేనని నివేదిక కుండ బద్దలు కొట్టింది.

పదేండ్లుగా నన్ను పోలీసులు వేధిస్తున్నారు : ప్రొఫెసర్ నందినీ సుందర్

నిజ నిర్ధారణ బృందం బస్తర్‌లో పర్యటన ముగించిన తర్వాత కూడా పోలీసు వేధింపులు కొనసాగుతున్నట్టు తాజా ఘటనల ద్వారా తెలుస్తున్నది. బస్తర్ అడవుల్లో పర్యటించడంలో తమకు సహకరించిన స్థానిక సీపీఐ మహిళా కార్యకర్త మంజు కవాసికి అక్కడి ఎస్ఐ ఫోన్ చేసి బెదిరించారని, ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తానని హెచ్చరించారని ప్రొఫెసర్ నందినీ సుందర్ తెలిపారు. స్థానిక వడ్రంగి మంగ్లాను విచారణకు రావాల్సిందిగా పదేపదే ఫోన్లు చేసి బెదిరించారని, ప్రస్తుతం అతని ఫోన్‌కు కాల్స్ వెళ్లకుండా కట్ చేశారని నందినీ పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ప్రొఫెసర్ల బృందానికి దారి చూపినవారిలో మంగ్లా కూడా ఒకరు. నందినీ సుందర్.. 2005 నుంచి మానవ హక్కుల బృందాలతో కలిసి ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తున్నారు. అప్పట్లో సాల్వాజుడుం దమనకాండ గురించిన పలు విషయాలను మానవ హక్కుల సంఘాలు వెలుగులోకి తెచ్చాయి. ఛత్తీస్‌గఢ్‌లో మానవ హక్కుల ఉల్లంఘనపై 2007లో సుప్రీంకోర్టులో నందినీ బృందం కేసు వేసింది. దాంతో, మావోయిస్టులతో ఆమెకు సంబంధాలు న్నాయంటూ ఆ రాష్ట్ర పోలీస్ అధికారులు ఆరోపిస్తు న్నారు. ఛత్తీస్‌గఢ్‌లో తాజా పర్యటన విషయంలోనూ పోలీసులు తనకు అనుమతి ఇవ్వరన్న ఉద్దేశంతో ఆమె తన పేరు రిచా కేశవ్‌గా మార్చుకొని అక్కడికి వెళ్ల గలిగారు. ఈ పర్యటనకు ముందు ఏప్రిల్ నెలలోనే మరో పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టులో నందినీ దాఖలు చేశారు. గత పదేండ్లుగా తన ఫోన్లు, ఈ-మెయిల్స్ ట్రాప్ చేస్తున్నట్టు నందినీ సుందర్ తెలిపారు.

లిమ్కా రికార్డుల్లోకి సమగ్ర కుటుంబ సర్వే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు'ల్లోకి ఎక్కింది. ఈ సర్వేను జాతీయ రికార్డుగా పేర్కొంటూ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు ఎడిటర్ విజయఘోష్ తెలంగాణ ప్రభుత్వానికి సర్టిఫికెట్ పంపారు. సర్వే జరిగిన విధానం తదితరాంశాలను ఆయన సర్టిఫికెట్లో పొందుపరిచారు. భారతదేశంలో మరే రాష్ట్రంలోనూ గతంలో ఎన్నడూ జరగని విధంగా ఒకేరోజు 4 లక్షల మంది ఉద్యోగులు 1.09 కోట్ల కుటుంబాలను కలిసి వివరాలను సేకరిం చారని తెలిపారు.

19 ఆగస్టు 2014న ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ సర్వే నిర్వహించారు. కుటుంబ సభ్యుల పేర్లు, వయస్సు, విద్యార్హతలు, వృత్తులు, ఆధార్ నెంబర్లు, బ్యాంకు ఖాతా లు, ఆస్తిపాస్తులు తదితర వివరాలన్నింటినీ సర్వేలో పొందుపరిచారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులను తెలుసుకోవటా నికి ఈ సర్వే ఉపయోగపడిందని ఘోష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

MEDINOVA DIAGNOSTIC SERVICES LIMITED

CIN: L85110TG1993PLC015481
Regd. Office: 6-3-456/C, Flat No. 206, MGR Estates, Dwarakapuri Colony, Panjagutta, Hyderabad - 500 082.

PART - I **AUDITED STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31st MARCH, 2016.** (₹ in lakhs)

Sl. No.	Particulars	Quarter ended 31.03.2016 (Audited)	Quarter ended 31.12.2015 (Unaudited)	Quarter ended 31.03.2015 (Audited)	Year ended 31.03.2016 (Audited)	Year ended 31.03.2015 (Audited)
1.	**Income**					
	a) Net Sales / Income from Operations	**219.36**	175.37	176.07	**700.12**	769.43
	b) Other Operating Income	**0.00**	0.00	0.00	**0.00**	0.00
	Total Income	**219.36**	175.37	176.07	**700.12**	769.43
2.	**Expenditure**					
	a) Cost of Material Consumed	**24.91**	20.72	16.47	**82.61**	76.14
	b) Employees benefit Expense	**59.75**	55.27	82.78	**222.10**	213.77
	c) Depreciation & Amortisation	**39.41**	23.96	82.21	**81.41**	103.31
	d) Other Expenses	**133.14**	121.07	356.26	**447.46**	839.35
	e) Total Expenses	**257.21**	221.02	537.72	**833.58**	1232.57
3.	**Profit / (Loss) from Operations before Other Income, Interest and Exceptional Items (1-2)**	**(37.85)**	(45.65)	(361.65)	**(133.46)**	(463.14)
4.	**Other Income**	**2.02**	6.79	40.66	**25.71**	48.13
5.	**Profit / (Loss) from Operations before Finance Costs and Exceptional Items (3+4)**	**(35.83)**	(38.86)	(320.99)	**(107.75)**	(415.01)
6.	**Finance Costs**	**13.72**	14.21	(1.67)	**38.58**	6.26
7.	**Profit / (Loss) from Ordinary Activities after finance Cost & but before Exceptional items (5-6)**	**(49.55)**	(53.07)	(319.32)	**(146.33)**	(421.27)
8.	**Exceptional Items**	**0.00**	0.00	7.03	**0.00**	0.00
9.	**Profit/(Loss) from ordinary activities before Tax (7+8)**	**(49.55)**	(53.07)	(312.29)	**(146.33)**	(421.27)
10.	**Tax Expenses**					
	Current Tax	**0.00**	0.00	0.00	**0.00**	0.00
	Deferred Tax	**13.28**	0.00	(62.87)	**13.28**	(62.87)
	Tax relating to earlier years	**0.00**	0.00	0.74	**0.00**	0.74
11.	**Net Profit/(Loss) from ordinary activities after tax (9-10)**	**(62.83)**	(53.07)	(250.16)	**(159.61)**	(359.14)
12.	**Extraordinary Items**	**0.00**	0.00	0.00	**0.00**	0.00
13.	**Net Profit / (Loss) for the Period (11-12)**	**(62.83)**	(53.07)	(250.16)	**(159.61)**	(359.14)
14.	**Paid-up Equity Share capital (Face Value Rs 10/- per share)**	**945.68**	945.68	945.68	**945.68**	945.68
15.	**Reserve excluding Revaluation Reserves as per balance sheet of previous accounting year**	--	--	--	**(1783.40)**	(1623.79)
16.	**Earnings per share (before & after extraordinary items)**					
	a) Basic (Rs.)	**(0.66)**	(0.56)	(2.63)	**(1.68)**	(3.78)
	b) Diluted (Rs.)	**(0.66)**	(0.56)	(2.63)	**(1.68)**	(3.78)

PART-II - SELECTED INFORMATION FOR THE QUARTER ENDED 31st MARCH, 2016.

A.	PARTICULARS OF SHAREHOLDING					
1.	**Public Shareholding**					
	- Number of shares	**3779420**	3779420	3779420	**3779420**	3779420
	- Percentage of shareholding	**39.86**	39.86	39.86	**39.86**	39.86
2.	**Promoters and Promoter group Shareholding:**					
	a) Pleadged / Encumbered					
	- Number of shares	--	--	--	--	--
	- Percentage of shares (as a % of the total Shareholding of promoter and promoter group)	--	--	--	--	--
	- Percentage of shares (as a % of the total share capital of the company)	--	--	--	--	--
	b) Non-encumbered					
	- Number of shares	**5702220**	5702220	5702220	**5702220**	5702220
	- Percentage of shares (as a % of the total Shareholding of promoter and promoter group)	**100**	100	100	**100**	100
	- Percentage of shares (as a % of the total share capital of the company)	**60.14**	60.14	60.14	**60.14**	60.14

B.	INVESTOR COMPLAINTS	Quarter Ended 31.03.2016
	Pending at the beginning of the quarter	Nil
	Received during the quarter	0
	Disposed off during the quarter	0
	Remaining unresolved at the end of the quarter	Nil

Notes to Standalone financial results for the year ended 31st March 2016.

1). The Company is in the business of Diagnostic Services and constitutes a single reportable segment. 2). The above audited financial results were reviewed by the Audit Committee and have been considered and approved by the Board of Directors at its meeting held on 25th May 2016. 3). The figures of last quarter are the balancing figures between audited figures in respect of full financial year and the published year to date figures up to third quarter of current financial year. 4). Figures for the previous periods have been regrouped /rearranged wherever necessary.

5. Standalone Statement of Assets & Liabilites as at 31st March 2016. (₹ in lakhs)

Sl. No.	Particulars	As at 31.03.2016 (Audited)	As at 31.03.2015 (Audited)	Sl. No.	Particulars	As at 31.03.2016 (Audited)	As at 31.03.2015 (Audited)
I	**EQUITY AND LIABILITIES**			II	**ASSETS**		
1.	**Shareholders' Funds**			1.	**Non-Current Assets**		
	a) Share Capital	**945.68**	945.68		a) Fixed Assets	**433.06**	107.31
	b) Reserves and Surplus	**-1783.40**	-1623.79		b) Non Current Investments	**94.25**	87.62
	Sub-Total share holders Funds	**-837.72**	-678.11		c) Deferred Tax Asset(Net)	**27.92**	41.20
2.	**Non-Current Liabilities**				d) Other Long Term Loans & Advances	**43.84**	30.36
	a) Long Term Borrowings	**421.02**	136.00		e) Other Non-Current Assets	**16.97**	12.41
	b) Other Long Term Liabilities	**0.50**	1.34		Sub-Total Non-Current Assets	**616.04**	278.90
	c) Long Term Provisions	**25.04**	26.04	2.	**Current Assets**		
	d) Deferred Tax Liability	**0.00**	0.00		a) Inventories	**14.47**	18.01
	Sub-Total Non Current Liabilites	**446.56**	163.38		b) Trade Receivables	**46.53**	72.32
3.	**Current Liabilities**				c) Cash and Cash equivalents	**10.51**	4.13
	a) Short Term Borrowings	**9.61**	8.23		d) Short Term Loans & Advances	**151.28**	134.52
	b) Trade Payables	**410.30**	280.86		e) Other Current Assets	**4.35**	16.80
	c) Other Current Liabilities	**811.69**	747.43		Sub-Total Current Assets	**227.14**	245.78
	d) Short Term Provisions	**2.74**	2.89		Total Assets	**843.18**	524.68
	Sub-Total Current Liabilites	**1234.34**	1039.41				
	Total Equity and Liabilites	**843.18**	524.68				

PART - I **CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31st MARCH, 2016.** (₹ in lakhs)

Sl. No.	Particulars	Quarter ended 31.03.2016 (Audited)	Quarter ended 31.12.2015 (Unaudited)	Quarter ended 31.03.2015 (Audited)	Year ended 31.03.2016 (Audited)	Year ended 31.03.2015 (Audited)
1.	**Income**					
	(a) Net Sales / Income from Operations	**265.99**	211.41	176.07	**806.45**	769.43
	(b) Other Operating Income	**0.00**	0.00	0.00	**0.00**	0.00
	Total Income	**265.99**	211.41	176.07	**806.45**	769.43
2.	**Expenditure**					
	a) Cost of Material Consumed	**27.51**	24.21	16.47	**90.57**	76.14
	b) Employees benefit Expense	**64.01**	58.69	82.78	**231.74**	213.77
	c) Depreciation & Amortisation	**81.13**	63.97	82.21	**191.61**	103.31
	d) Other Expenses	**156.75**	135.28	356.26	**489.71**	839.35
	e) Total Expenses	**329.40**	282.15	537.72	**1003.63**	1232.57
3.	**Profit / (Loss) from Operations before Other Income, Interest and Exceptional Items (1-2)**	**(63.41)**	(70.74)	(361.65)	**(197.18)**	(463.14)
4.	**Other Income**	**(1.65)**	3.41	40.66	**18.59**	48.13
5.	**Profit / (Loss) from Operations before Finance Costs and Exceptional Items (3+4)**	**(65.06)**	(67.33)	(320.99)	**(178.59)**	(415.01)
6.	**Finance Costs**	**23.45**	15.41	(1.67)	**50.19**	6.26
7.	**Profit / (Loss) from Ordinary Activities after finance Cost & but before Exceptional items (5-6)**	**(88.51)**	(82.74)	(319.32)	**(228.78)**	(421.27)
8.	**Exceptional Items**	**0.00**	0.00	7.03	**0.00**	0.00
9.	**Profit/(Loss) from ordinary activities before Tax (7+8)**	**(88.51)**	(82.74)	(312.29)	**(228.78)**	(421.27)
10.	**Tax Expenses**					
	Current Tax	**0.00**	0.00	0.00	**0.00**	0.00
	Deferred Tax	**(21.97)**	0.00	(62.87)	**(21.97)**	(62.87)
	Tax relating to earlier years	**0.00**	0.00	0.74	**0.00**	0.74
11.	**Net Profit/(Loss) from ordinary activities after tax (9-10)**	**(66.54)**	(82.74)	(250.16)	**(206.81)**	(359.14)
12.	**Extraordinary Items**	**0.00**	0.00	0.00	**0.00**	0.00
13.	**Net Profit / (Loss) for the Period (11-12)**	**(66.54)**	(82.74)	(250.16)	**(206.81)**	(359.14)
14.	**Minority Interest**	**(1.29)**	(10.38)	0.00	**(16.52)**	0.00
15.	**Net Profit/(Loss) after tax & Minority Interest**	**(65.25)**	(72.36)	(250.16)	**(190.29)**	(359.14)
16.	**Paid-up Equity Share capital (Face Value Rs 10/- per share)**	**945.68**	945.68	945.68	**945.68**	945.68
17.	**Reserve excluding Revaluation Reserves as per balance sheet of previous accounting year**	--	--	--	**(1814.08)**	(1623.79)
18.	**Earnings per share (before & after extraordinary items)**					
	a) Basic (Rs.)	**(0.69)**	(0.76)	(2.63)	**(2.01)**	(3.78)
	b) Diluted (Rs.)	**(0.69)**	(0.76)	(2.63)	**(2.01)**	(3.78)

Notes to Consolidated financial results for the year ended 31st March 2016.

1). The Company is in the business of Diagnostic Services and constitutes a single reportable segment. 2). The above audited financial results were reviewed by the Audit Committee and have been considered and approved by the Board of Directors at its meeting held on 25th May, 2016. 3). Figures for the previous periods have been regrouped /rearranged wherever necessary. 4). Financial results for Quarter ended 31st March 2015 & Year ended 31st March 2015 reflect only the operational results of Medinova Diagnostic Services Limited (i.e., Holding Company) as Commercial Operations of Medinova Millennium MRI Services LLP (i.e., Subsidiary LLP) has commenced on 27th July 2015.

5. Consolidated Statement of Assets & Liabilites as at 31st March, 2016. (₹ in lakhs)

Sl. No.	Particulars	As at 31.03.2016 (Audited)	As at 31.03.2015 (Audited)	Sl. No.	Particulars	As at 31.03.2016 (Audited)	As at 31.03.2015 (Audited)
I	**EQUITY AND LIABILITIES**			II	**ASSETS**		
1.	**Shareholders' Funds**			1.	**Non-Current Assets**		
	a) Share Capital	**945.68**	945.68		a) Fixed Assets	**924.14**	653.96
	b) Reserves and Surplus	**-1814.08**	-1623.79		b) Non Current Investments	**0.00**	0.00
	Sub-Total share holders Funds	**-868.40**	-678.11		c) Deferred Tax Asset(Net)	**63.17**	41.20
2.	**Minority Interest**	**34.23**	27.50		d) Other Long Term Loans & Advances	**43.84**	30.37
3.	**Non-Current Liabilities**				e) Other Non-Current Assets	**19.25**	14.04
	a) Long Term Borrowings	**748.83**	173.86		Sub-Total Non-Current Assets	**1050.40**	739.57
	b) Other Long Term Liabilities	**0.50**	1.34	2.	**Current Assets**		
	c) Long Term Provisions	**25.04**	26.04		a) Inventories	**16.04**	18.02
	d) Deferred Tax Liability	**0.00**	0.00		b) Trade Receivables	**46.44**	72.33
	Sub-Total Non Current Liabilites	**774.37**	201.24		c) Cash and Cash equivalents	**11.81**	5.77
4.	**Current Liabilities**				d) Short Term Loans & Advances	**151.86**	184.52
	a) Short Term Borrowings	**9.61**	8.23		e) Other Current Assets	**5.27**	17.00
	b) Trade Payables	**415.77**	720.58		Sub-Total Current Assets	**231.42**	297.64
	c) Other Current Liabilities	**913.50**	754.88		Total Assets	**1281.82**	1037.21
	d) Short Term Provisions	**2.74**	2.89				
	Sub-Total Current Liabilites	**1341.62**	1486.58				
	Total Equity and Liabilites	**1281.82**	1037.21				

for **MEDINOVA DIAGNOSTIC SERVICES LTD.**
Sd/-
Dr. SURA SURENDRANATH REDDY
CHAIRMAN
DIN 00108599

Place : **Hyderabad**
Date : **25.05.2016**

ఆందోళన వ్యక్తం చేసిన మేధావులు

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఆదివాసుల హక్కులను హరించడమే కాకుండా వారి పక్షాన గొంతు విప్పేవారిని సైతం వేధింపులకు గురి చేస్తోందని 'సహమత్' (సఫ్దర్ హష్మి మెమోరియల్ ట్రస్ట్) ఆరోపించింది. ఈ మేరకు 'సహమత్' ఒక ప్రకటన జారీ చేసింది. ప్రకటనలో పేర్కొన్న వివరాల ప్రకారం... ఇటీవల దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, దంతెవాడ జిల్లాల్లో పోలీసు, పారామిలిటరీ బలగాలు ఆదివాసులను బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య చేసినట్టు, మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి.

ఈ నేపథ్యంలో జేఎన్‌యూ ప్రొఫెసర్ అర్చనాప్రసాద్, ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నందినీ సుందర్, సీపీఐకి చెందిన రీసెర్చర్ వినీత్ తివారీలతో కూడిన ఒక నిజనిర్ధారణ బృందం మే 12-16 మధ్య ఐదు రోజుల పాటు ఈ ప్రాంతాల్లో పర్యటించింది. సీపీఐ(ఎం) ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర కార్యదర్శి సంజయ్ పరాటే కూడా వీరితో ఉన్నారు. అయితే దీన్ని జీర్ణించుకోలేని పోలీసులు, ప్రభుత్వం వీరికి వ్యతిరేకంగా తప్పుడు ఆరోపణలు సృష్టించారు. వీరు గ్రామాల్లో ఆదివాసులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొట్టారని, మావోయిస్టులను బలపర్చాలని డిమాండ్ చేశారని కట్టుకథలు ప్రచారం చేశారు. రాష్ట్ర హోంమంత్రి రామసేవక్ పైక్రా ఈ ముగ్గురు విద్యావేత్తలను 'జాతివ్యతిరేకులు'గా, 'మావోయిస్టులు'గా అభివర్ణించారు. అసమ్మతి ప్రకటించే వారిని, ప్రశ్నించేవారిని 'మావోయిస్టు' అని ముద్ర వేయడం ప్రభుత్వాలకు అలవాటైంది. ఇప్పుడు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పర్యటనలో వారికి సహకరించిన స్థానికులను, గ్రామస్తులను పోలీసులు వేధిస్తున్నారు.

వారిని బెదిరించి ప్రొఫెసర్లకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పేలా చేస్తున్నారు. ఈ బృందం విడుదల చేసిన నివేదికలో ఛత్తీస్‌గఢ్‌లో ప్రభుత్వానికీ, మావోయిస్టులకూ మధ్య జరుగుతున్న హింసాకాండలో సాధారణ ఆదివాసులు నలిగిపోతున్నారని, వారు గౌరవంగా జీవించే హక్కును కోల్పోతున్నారని, వారి మౌలిక హక్కులన్నింటినీ కాలరాస్తున్నారనే అంశాలు స్పష్టంగా ఉన్నాయని 'సహమత్' పేర్కొంది. ప్రభుత్వం, భద్రతా సంస్థలు ఇలా మేధావులను వేధించడాన్ని, భయపెట్టడాన్ని ఖండించాలని 'సహమత్' ప్రజాస్వామికవాదులకు విజ్ఞప్తి చేసింది. ఈ ప్రకటనపై ఉత్సా పట్నాయక్, ప్రభాత్ పట్నాయక్, జయతి ఘోష్, జి. అరుణిమ, ఆయేషా కిద్వయ్, తీస్తా సెతల్వాడ్, ఫరాహ్ నఖ్వీ, కాత్యాయని, సుభాష్ గాతాడే సహా అనేక మంది ప్రముఖ మేధావులు, విద్యావేత్తలు, పాత్రికేయులు సంతకాలు చేశారు.

విద్యార్థులందరికీ ఒకే యూనిఫామ్ సరైందే :టీపీఈఆర్ఎం

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

పాఠశాల విద్య స్థాయిలో విద్యార్థుల మధ్య ఆధిక్యత, న్యూనత భావాలను నివారించడానికి జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) చేసిన ప్రతిపాదనలు సరైనవేనని తెలంగాణ ప్రజల విద్యాసంస్కరణ ఉద్యమం(టీపీఈఆర్ఎం) పేరొన్నది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోని విద్యార్థులందరికీ ఒకే రకమైన యూనిఫామ్(ఏకరూప దుస్తులు) ఉండాలన్న నిర్ణయం సమర్థనీయమని ప్రకటించింది. ఈ మేరకు ఎన్‌సీపీసీఆర్‌కు మరియు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖకు మెయిల్ పంపినట్టు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణ గురువారం తెలిపారు. ప్రభుత్వ రంగంలోని రెసిడెన్షియల్, మోడల్‌స్కూల్స్, కేజీబీవీలతో సహా అన్ని రకాల పాఠశాలలను ఒకే గొడుగుకిందకు తేవాలని, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలను కేంద్రీయ విద్యాలయాలు, నవోదయాల స్థాయికి అభివృద్ధి చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని మూడేండ్ల నుంచి 18 ఏండ్ల వరకు విస్తరించాలని చేసిన ప్రతిపాదనలు సమర్థనీయంగా ఉన్నాయని చెప్పారు.

అన్ని రాష్ట్రాల్లోనూ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల వ్యవస్థను అమలు చేయాలని చేసిన ప్రతిపాదనలు ఆమోదయోగ్యమని తెలిపారు. ఈ ప్రతిపాదనలు కేంద్ర విద్యాశాఖ ఆమోదించాలని, నూతన విద్యా విధానంలో చేర్చాలని కోరారు.

చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు

- **ఉన్నతాధికారులకు సీఎస్ ఆదేశం**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆస్తమా రోగుల కోసం ప్రతియేటా నిర్వహించే 'చేప ప్రసాదం' పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లూ పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజీవ్‌శర్మ ఉన్నతాధికారులను ఆదేశించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో వచ్చే నెల 8,9 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని ని